# మంత్రి పదవితో రాయచోటి చరిత్రను తిరగ రాసిన మండిపల్లి



**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి మొదటి ఎమ్మెల్యే స్వాతంత్ర్య సమరయోధులు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి మొదటి స్థానికేతర ఎమ్మెల్యే రాచమల్లు ఆదినారాయణ రెడ్డి, మొదటీ సైనిక అధికారిగా పనిచేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మిన్నంరెడ్డి క్రిష్ణా రెడ్డి ఆతర్వాత మొదటి ముస్లిం ఎమ్మెల్యే ఆభిబుల్లా మహల్ అదేవిధంగా మొదటి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, మొదటి సంపూర్ణ వ్యవసాయదారు (రైతు) కుటుంబం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మండిపల్లె నాగిరెడ్డి మొదటి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మండిపల్లె నారాయణ రెడ్డి ఆ తర్వాతమొదట నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి గడికోట శ్రీకాంత్ రెడ్డి మొదటి రాయచోటి ఎమ్మెల్యే(మండిపల్లి నాగిరెడ్డి) కుమారుడు, మరో ఎమ్మెల్యే మండిపల్లి నారాయణ రెడ్డి సోదరుడు,ఒకే కుటుంబంలో మూడో వ్యక్తిగా ఎన్నికైన ఎమ్మెల్యే ,మంత్రి పదవి పొందిన వ్యక్తి మండీపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి దీంతో అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనే కాకుండా అన్నమయ్య జిల్లాలో ఎక్కడ చూసినా అభినందనలు వెలువత్తాయి.

Truth of News

సూర్య వాస్తవం

http://www.suryavastavam.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం | 13 జూన్ 2024 | పేజీలు 8

...గ్రౌండ్ రిపోర్ట్

# కులమే కొంప ముంచిందా?

**కడప బ్యూరో సూర్య వాస్తవం : కర్ణుడి చావుకి కారణాలు అనేకం అన్నట్టు, ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్సీపి ఘోర పరాజయానికి రకరకాల కారణాలు వినిపిస్తున్నారు.**

**" గెలిచినోడి తప్పులన్నీ మాసిపోవును....**
**ఓడినోడి ఒప్పులు కూడా వెనుకబడును....**
**హతవిధి – బలం తక్కువైతే బల్లి పామై కరవబడును..."**
**అనేది నిజం!**

చంద్రబాబు అయినా జగన్మోహన్రెడ్డి అయినా ఎవ్వరి విషయంలోనైనా ఇదే లోకరీతి..! ఇదే పునరావృతం అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది. ఇదంతా తట్టుకుంటూ జగన్మోహన్రెడ్డి మళ్లీ యుద్దానికి " సిద్ధం " అవ్వాలి అంటే తన పొరపాట్లను ఓటమికి కారణాలను సమీక్షించుకోవాల్సిందే! చెప్పింది చేశాం... చెప్పనివి కూడా చేశాం... అంటూ ధీమాతో ఎన్నికల రణక్షేత్రంలోకి వెళ్లిన వైఎస్ఆర్సిపికి బలమైన ఎదురుగాలి వీసింది... ఈ దరిమిలా క్షేత్రస్థాయి పరిశీలనలో... కూటమికి వైఎస్సార్సీపీకి మధ్య 20 లక్షల ఓటు బ్యాంకు తేడా ఉన్నది. ఈ తేడాకు /ఓటమికి ముఖ్య కారణాలు రెండే – 1. కులం 2. ఉద్యోగులు. అయితే .... భంగపాటుకు కారణాలుగా రాజధాని అంశం, మద్యం, ఇసుక, అని విశ్లేషకులు ....60 లక్షల ఈవీఎంలలో 40 లక్షల మాత్రమే కనిపిస్తున్నాయని వైయస్సార్సీపి శ్రేణులు....మాట్లాడుతున్నప్పటికి కులం – ఉద్యోగుల అంశాలు మాత్రమే పెద్ద దెబ్బ కొట్టాయి అనేది వాస్తవం.

1. కులం....

కులం అనేది ఎవరు చేదించలేని కవచం...కులం అనేది ఎవరు పడగొట్టలేని బలగం...కులం అనేది ఆపత్కాలాల నుండి రక్షించే గోవర్ధనగిరి... కులం అనేది మాయాకృష్ణుడు బోధించే గీత...కులాలు ఏకమైతే శత్రు విధ్వంసం తప్పదు అనేది 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు సూటిగా స్పష్టం చేశాయి. కమ్మ కులం చంద్రబాబు వెంట నడిస్తే...కాపు కులం పవన్ కళ్యాణ్కి జై కొడితే...రెడ్డి కులం జగన్మోహన్రెడ్డిని ఇంటికి పంపించింది... ఇందుకు? కారణాలేమిటి? తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు తాను కమ్మ కులస్తుడిని అనే స్పృహను ఎక్కడ మర్చిపోలేదు. తన కమ్మ అస్తిత్వాన్ని ఎప్పుడూ ఎక్కడా పక్కకు పెట్టలేదు. తాను పుట్టింది రాయలసీమ ప్రాంతంలో అయినప్పటికీ కమ్మ ప్రాబల్యం ఉన్న ఆంధ్ర ప్రాంతం మీదే అధిక ప్రేమ చూపించిన మాట వాస్తవం. ఏ ఒకరిద్దరూ తప్పిస్తే... అదీను రాజకీయ విభేదాల కారణంగా తప్పిస్తే ... మొత్తం కమ్మజాతి చంద్రబాబు నాయుడు వెంటనే నడిచింది. కొండపైన అమ్మ కొండ కింద కమ్మ అని ధైర్యంగా చెప్పుకుంది. అమరావతి కాదు కమ్మరావతి అంటూ ఇప్పటికీ చెప్పుకుంటూనే ఉంది. క్రైస్తవ బోధకుడిగా ఉన్న కేఏ పాల్ ధైర్యంగా నేను పెదకాపుని అని చెప్పుకుంటున్నాడు. నేను హిందువుని .... కేవలం



దేవుడిగా ఏసును నమ్ముకున్నానని చెప్పుకుంటున్నాడు. భీమవరం, గాజువాక ఓటమి తర్వాత, పవన్ కళ్యాణ్ కాపు కులాన్ని తన వెంట నడవమని పిలుపునిచ్చాడు. కనీసం కాపు కులానికి అయినా ఓటేసి గెలిపించండి అని అనేక సభలో చెప్పాడు. చివరకు కాపు బలగం ఉన్నచోటే తన గెలుపు ఓటముల్ని పరీక్షించుకుని కులం ఓట్లతో విజయం సాధించాడు. మనకి మొన్న తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో.... నేను రెడ్డిని, రెడ్లకు ఓటెయ్యండి.. రెడ్లు ప్రజా పరిపాలన చేస్తారని రేవంత్ రెడ్డి బాహాటంగానే చెప్పకున్నాడు. ఇందుకు ప్రత్యర్థి పార్టీలు కుల ప్రస్తావనని తప్పుపడుతూ హడావిడి చేసాయి తప్ప కాంగ్రెస్ శ్రేణులు ఏ ఒక్క మాట మాట్లాడలేదు. కానీ జగన్మోహన్ రెడ్డి విషయంలో కుల అస్తిత్వం అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. తన అమ్మమ్మ గారు ఇప్పటికీ సనాతన రెడ్లు. కానీ తన నాయనమ్మ తరపువారు క్రిస్టియన్ రెడ్లు. వీరి ముత్తాత వెంకట్రెడ్డి హయాంలో క్రిస్టియానిటీ తీసుకున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్రెడ్డి హిందూ ప్రాబల్యం ఉన్న సమాజంలో ఒకింత ఇరకాటంలోనే పడ్డాడు. ఇరకాటంలో పడాల్సిన అవసరం లేదు. తాను ఒక సాధారణ రెడ్డిగా బతికే అవకాశం

మిగతా 4లో

# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు కూడా పునఃప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఒక రకమైన ఆనందంతోపాటు వారి తల్లిదండ్రుల నుంచి కూడా ఒక రకమైన బాధ్యత కూడా మొదలై వారిని వేసవి సెలవుల్లో కాపు కాచుకొని మరి వారిని ఎక్కడ వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ రావడంతో ఒక బాధ్యత తప్పిందని ప్రస్తుతం పాఠశాలలో పున ప్రారంభం కావడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా కాస్త ఉపశమనం పొందుతున్నట్లు తెలుస్తోంది. నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారం అయితే మొదటి రోజునే విద్యార్థులకు కొత్త యూనిఫారాలు బుక్స్ ఇచ్చేందుకు కూడా కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొద్ది రోజుల్లోనే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందజేయవలసిన తదితర సామాగ్రి కూడా వెను వెంటనే రావచ్చు అని విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పుకుంటున్నా రు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో యూనిఫారాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం కూడా వెంటనే చర్యలు తీసుకోవచ్చునని ఉపాధ్యాయుల నుంచి తెలిసింది.




# నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ చేపట్టాలి

కడప బ్యూరో సూర్య వాస్తవం

నీట్ ప్రశ్నాపత్రాన్ని లీక్‌చేసి వైద్య విద్యార్థులతో బీజేపీ సర్కార్ చెలగాటమాడుతోందని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్, ఎన్ఎస్ఎయుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర విమ ర్శించారు. నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్టీసీ బస్టాండ్‌వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ దీనిలో ఏడుగురు హర్యానాకి చెందిన ఒకే ఎగ్జామ్ సెంటర్ వారు కావడం, వారికి 720/720 మార్కులు రావడం వెనకాల బిజెపి పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. దీని ఫలితంగా అర్హులైన విద్యార్థులకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానాలోని ఓ సెంటర్లో పరీక్ష రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163 సమాధానాలు కరెక్ట్ అయ్యాయన్నారు. వాస్తవంగా ఆ విద్యార్థికి 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎంతో మంది విద్యార్థులకు సాధ్యంకానివిధంగా 718, 719 మార్కులు వచ్చాయన్నారు. ం4,-1 విధానాన్ని నీట్లోఫాలో అవుతాం న్నారు. ఏ విధంగా చూసినా 718, 719 మార్కులు ఎలా సాధ్యమని, ప్రతిభగల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం దారుణమన్నారు. దీని వెనకాల లక్షల వ్యాపారం చేశారని మండిపడ్డారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ అవ్వటం వాళ్ల ఎగ్జామ్ రాసిన ప్రతిభ గల విద్యార్థులు నష్టపోయారని, వారికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ఎన్టీఏ విడుదల చేసిన పరీకా ఫలితాలపై, పేపర్ లీకేజ్ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పప్పు శెట్టి రెడ్డిసాయి, నాయకులు నవీన్, వెంకటసుబ్బయ్య, యూత్ కాంగ్రెస్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ 220 కేవీ లైన్స్ మారుస్తున్న కారణంగా లిరాజంపేట టౌన్‌లి మరియు పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లి బావికాడపల్లి, వత్తలూరు, పుత్తన వారి పల్లి, దలవాయిపల్లి మరియు కొండ్లపల్లి పల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు లిఉదయం 06.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకులి మరియుతాళ్లపాక, ఆకేపాడు, హ చెర్లో పల్లి, కట్ట కింద పల్లి, ఎస్ ఆర్ పాలెం, బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల కు లిమధ్యాహ్నం 02.00 గంటల నుంచి సాయంత్రం 06.00 గంటల వరకులి విద్యుత్ కు అంతరాయం ఉండును కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఏ పి యస్ పి డి సి యల్ డి ఈ చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు.



# సత్య కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ కడప జిల్లా మీడియా ప్యానలిస్ట్ నరేష్ కుమార్

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మంత్రివర్యులుగా కీలక బాధ్యతలు స్వీకరిస్తూ బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ని బీజేపీ కడప జిల్లా మీడియా ప్యానలిస్ట్ నరేష్ కుమార్ యాదవ్ విజయవాడలో వారి స్వగృహంలో కలిసిన స్వీట్స్ పంచుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థి అనాథ శరణాలయంలో మిఠాయిలు పంపిణీ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బుధవారం పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్థానిక విద్యార్థి అనాథ శరణాలయంలోని బాలబాలికలు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, గౌరవాధ్యక్షుడు డాక్టర్ వీరాంజనేయులు, కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు సిజె.సమర, డాక్టర్ మచ్చా నాగభూషణం (అఖండ), గంగుల కృష్ణచైతన్యరెడ్డి, కార్యవర్గసభ్యులు ఎ.ఆంజనేయులు, కె.దస్తగిరి, ఎన్.సుబ్బయ్య, ఎస్.మురళి, సతీష్, అనాథ శరణాలయ నిర్వాహకుడు విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి డీఎల్

**మైదుకూరు సూర్య వాస్తవం:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగాఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని విమర్శలు చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విషయంలో జగన్ పెద్ద తప్పు చేశాడని ఆరోపించారు. చెవిరెడ్డి సహాయంతో ఇంటివద్దే శ్రీవారి ఆలయాని రీ క్రియేట్ చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తిరుమలకు జంటగా రావాలే కానీ ఇలా చేయడం చాలా పాపమన్నారు. ఆ పాపానికి తగ్గట్టుగానే జగన్ కు ప్రతిపక్షహోదా దేవుడు కల్పించలేదన్నారు. మళ్లీ రాష్ట్రం చంద్రబాబు పాలనలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# రాష్ట్ర మంత్రి యస్.ఎం.డి ఫరూక్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీలకు స్థానం కల్పించిన ముఖ్యమంత్రికీ ధన్యవాదాలు తెలియజేసిన మైనార్టీ నాయకులు,మరియు మాజీ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధిసంస్థ డైరెక్టర్ గండికోట గుల్జ్‌జారబాష అన్నమయ్య జిల్లా మైనార్టీ నాయకులు మరియు వాకస్ బోర్డు సెక్రెటరీ సయ్యద్ అమిర్‌అ సయ్యద్ఫ్, హిమగిరి యాదవ్,షేక్ మౌలానా,షేక్ దాదా పీర్, తదితరులు బుధవారం జరిగిన మంత్రివర్గము కూర్పు లలో అన్ని కులాలకు,అన్ని మతాలకు సమభాగముగా సామాజిక న్యాయము చేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కీ అభినందనలు తెలిపారు

## చంద్రబాబుకు ప్రమాణస్వీకార శుభాకాంక్షలు



**కడప సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు బాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణ స్వీకారం చేయు సందర్భంగా కడప జిల్లా తొండూరు మండలం బోడివారిపల్లి గ్రామం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు యు.చిన్న కుళాయి రెడ్డి, యు.పెద్ద కుళాయి రెడ్డి, కేసం. చంద్రశేఖర్ రెడ్డి, చెంగ. నరసింహ రెడ్డి, ద్వారకా చెర్ల లోకనాథ్ రెడ్డి, కలిసి గ్రామంలో పెద్దగా బాణసంచారాలు పేల్చి దేవాలయంలో 101 టెంకాయ కొట్టి దేవునికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బోడి వారిపల్లి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని పూలమాలతో సత్కరించిన తెలుగుదేశం



**నందలూరు, సూర్య వాస్తవం** అన్నమయ్య జిల్లా జిల్లా మొదటి మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి ని అన్నమయ్య జిల్లా నందలూరు మండలం తెలుగుదేశం నేతలు ఆయనని పూలమాలతో గన్నవరంలో సత్కరించడం జరిగినది ఆయనతో కొంతసేపు జరిగిన జరగబోయే విషయాల గురించి చర్చించ డం జరిగింది తదుపరి ఆయనను ఘనంగా సత్కరించిన వారిలో తెలుగుదేశం ప్రముఖులైన మేడ విజయ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య లేవాకు సర్పంచ్ నరసయ్య నందలూరు సర్పంచి రాము ఎస్సీ లీడర్ వెంకట్ ముదిరాజ్ బీసీ లీడర్ చుక్క కొండయ్య మొదలైన వారు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఇన్చార్జి ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారీ శ్రామిక వేత్త, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, రైల్వే కోడూరు ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ లు, తెలుగుదేశం పార్టీ, జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారానికి వచ్చిన సందర్భంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయ నకు శాలువాతో, పుష్ప గుచ్ఛంతో ప్రభాకర్ రెడ్డికి ఇరువురు అభినందనలు తెలిపారు.



# సంబరాలు జరుపుకుంటున్న పవన్ కళ్యాణ్ అభిమానులు

**ఖాజీపేట సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలంలో గల పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజనవాడలో బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదల.పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పుల్లూరు హరిజనవాడలో పండగ వాతావరణం నెలకొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమాని అయిన చాపాటి.ఆనంద్ (ఘని) ఆధ్వర్యంలో పుల్లూరు యూత్ సమక్షంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పుల్లూరు లోని యువకులు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి గా నారా చంద్రబాబు నాయుడు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొనిదల.పవన్ కళ్యాణ్ మరియు మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా.సుధాకర్ యాదవ్ గెలుపొందడం చాలా సంతోషంగా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితుల పైన హత్యలు అత్యాచారాలు జరిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకమీదట అటువంటి దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్ర ప్రజలకు ఉండదని ఉండబోదని నారా.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో మీసాల.విజయ్ మోహన్ మాజీ ఎంపీటీసీ మీసాల.వెంకటసుబ్బయ్య (పొట్లయ్య) శీలం.రమేష్ బాబు శీలం.వినోద్ శీలం.చంద్రశేఖర్ బత్తల.నవీన్ మీసాల.అన్వేష్ బి.సురేంద్ర శీలం.సచిన్ శీలం.వైఎస్ఆర్ సల్ల.నాగేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## రాబోవు 5 ఏళ్లు ప్రజా ప్రభుత్వం

### -హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు



నల్లచెరువు, సూర్య వాస్తవం :రాబోవు 5ఏళ్లు ప్రజా ప్రభుత్వం ఉంటుందని మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల తెదేపా,జనసేన,బిజెపి నాయకులు బుధవారం సంబరాలు చేసుకున్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో బాణ సంచాలు పేల్చి,కేక్ కట్ చేసి,డీజే సౌండ్ లతో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఐదు ఏళ్లలో ప్రజా ప్రభుత్వం ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.గడిచిన ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని నేటితో ఆ రాక్షస పాలన నుండి ఆంధ్ర రాష్ట్రానికి విముక్తి కలిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని,కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను, హిందూపురం పార్లమెంటు ఎంపీ బీకే పార్థసారధిని అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కదిరి నియోజకవర్గం,హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక బసవన్న కట్ట వద్ద మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం,జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### -తెలుగు యువత షేక్ సమ్మద్ ఆధ్వర్యంలో సంబరాలు



పులివెందుల ప్రతినిధి సూర్య వాస్తవం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమము అభివృద్ధి యువతకు అన్ని వర్గాల అభ్యున్నతికి సమపాలనలో నడిపించగలిగే ఏకైక నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని, అదేవిధంగా బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం మరియు మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేస్తాడని పులివెందుల తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సమ్మద్ బాషా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల పట్టణంలోని స్థానిక 23 వార్డ్ నందు పులివెందుల పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్. సమ్మద్ భాష ఆధ్వర్యంలో 4 వ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెదేపా నాయకులు కంపల్లె.గంగాధర్ రెడ్డి,జనసేన ఉమర్ హాజరయ్యారు. హుస్సేన్,జోష్మ హమ్మద్,షఫీ,గౌస్,మాలిక్ మరియు మరికొంత మంది యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డుపై చలరేగిన మంటలు త్రుటీలో తప్పిన ప్రమాదం

బద్వేల్, సూర్య వాస్తవం : పట్టణం నెల్లూరు రోడ్డు నందు గల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ బంక్ యజమాన్యం నిర్లక్ష్యంతో వర్షపు నీరు ట్యాంక్ లోకి చేరడంతోకలుషితమైన పెట్రోలు ని మోటార్ హ్యాండ్ బోర్ ద్వారా రోడ్డుపైకి వదలడంతో రోడ్డుపై మంటలు చెల్లరేగాయి స్థానికుల సహాయంతో మంటలు అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది

## చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యం

**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం న్యూస్:** చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా పట్టణంలోని నగిరిగుట్టలో టిడిపి నాయకులుసయ్యద్. ఇమామ్ భాషా, మాబు, దస్తగిరి,వీరయ్య,హుస్సేన్,లు బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. వృద్ధులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ చదువుకునేందుకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇలాంటి పథకాలకు ఆకర్షితులై ప్రజలు ఆయనకు పట్టం కట్టారు అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు హయాంలో సాధ్యమవుతుందని అన్నారు.



## మంత్రులను కలసిన అమీర్ బాబు



కడప (సూర్య వాన్తవం)విజయవాడలోని మంత్రి కింజరపు అచ్చం నాయుడుని, ఎన్ ఎం డి ఫరూక్ని ...మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ని.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు..వి ఎస్ అమీర్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు. మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.




## అవినీతికి పాల్పడిన ఏపీఎండీసీ అధికారులపై చర్యలు




**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)**గత ప్రభుత్వంలో ఇసుక రీచ్ లలో అధికారులు చేసిన అవినీతి పైన విచారణ జరపాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన,మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ ద్వారా ఇసుక అమ్మకాలు చేపట్టారు, అయితే ఇదే వరంగా భావించిన ఏపీఎండీసీ అధికారులు కొంత మంది ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కు అయి వీరికి కేటాయించిన దగ్గర ఇసుక తవ్వకాలు జరుపకుండా వేరే ప్రాతంలో ఇసుక తవ్వకాలు జరిపారు ఇందుకు ఆ అధికారులకు కాంట్రాక్టర్ భారీగా ముడుపులు ఇచ్చారని ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీ చేసి ఏపీఎండీసీ అధికారుల పై కేసులు కూడా పెట్టడం జరిగినది,అయితే వారి పైన ఏపీఎండీసీ యజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. 28 వేల క్యూబిక్ మీటర్లు అక్రమ రవాణా, జరిగిందని,వారి పైన కేసులు ఉన్నా కూడా వారిని, హెడ్ ఆఫీస్ లో, గత నెల రిటైర్మెంట్ చేసి, వారికి రావలసిన డబ్బును వారికి ఇచ్చి పంపించారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉందో విచారించి సంస్థకు ప్రభుత్వానికి నష్టం కల్పించిన అధికారులను శిక్షించాలన్నారు. ఈ విషయంపై, ఆ అధికారిపై రిటైర్మెంట్కు ముందే, ఎండికి, సిఐటియు ఫిర్యాదు చేసిందని, గుర్తు చేశారు. రిటైర్మెంట్ అయి వెళ్లిన అధికారులను సైతం శిక్షించాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఇసుక రీచ్ లలో ఏపీఎండీసీ యాజమాన్యం వారు సీసీ కెమెరాలు పెట్టకుండా నే, వే బ్రిడ్జిలు ఏర్పాటు చెయ్యకుండానే, చేసినట్టు చూపించి కోట్లరూపాయలు ఏపీఎండీసీ సొమ్ముని కాజేసిన అప్పటి యండి మధుసూదన్ రెడ్డి పై విచారణ జరిపి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన తెలిపారు ఇసుక రీచ్ ల కోసం, దాదాపు 42 కోట్లు సీసీ కెమెరాల కుంభకోణం, జరిగినట్లు, ఆరోపణలు, రావడంతో ఎనిమిది నెలలకే ఎండిని, ఫైబర్ నెట్ కి బదిలీ చేశారన్నారు. ఈ విషయంపై, గతంలోనే, సిఐటియు ఆందోళన చేసిందని, చర్యలు మాత్రం తీసుకోలేదు అన్నారు. నూతన ప్రభుత్వం అయినా, విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం, ఏపీఎండిసి నిధులు రికవరీ చేయాలనుకోరారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత, నిధుల విడుదల పైన, కాంట్రాక్టుల పైన, కోడు ఉల్లంఘించి, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చిన, అగ్రిమెంట్లపై విచారణ జరపాలన్నారు. దీనికి సంబంధించి, లావాదేవీలు,మంగంపేట బ్రాంచ్ లోను, సీసీ కెమెరాల, పూటేజిని భద్రపరచాలని, దీన్ని డిలీట్ చేస్తే సిపిఓ బాధ్యత వహించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు,ఎం సుబ్బరామయ్య, కోశాధికారి, కే హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

### - టిడిపి కడప జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్ర రెడ్డి

**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం:**ఆంధ్ర ప్రదేశ్ లో మూడు రాజధానులు వద్దు, రాజధాని అమరావతి ముద్దు అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 5కోట్ల జనాభా కు చెప్పిన మాటను నిలబెట్టుకుంటారని నమ్మకంతో ఇవాళ 164 స్థానలలో గెలిపించారు. బుధవారం విజయవాడలో ప్రమాన స్వీకారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , కొనిదెల పవన్ కళ్యాణ్ కి మరియు మంత్రులు అందరికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరి తరపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని టిడిపి కడప జిల్లా కార్యదర్శిపూజారి వీరభద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు ప్రజలు స్వస్తి పలికారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేశారని, రానున్న రోజుల్లో అన్ని వర్గాల అభ్యున్నతికి చంద్రబాబు కృషి చేయడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు.



## పైరవీలుకు ప్రయత్నాలు చేస్తున్న ఫెవికాల్ ఉద్యోగులు

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎంతోకాలంగా బదిలీ అయిన కాకుండా స్థానాన్ని పదిలం చేసుకుంటున్న ఉద్యోగస్తులు నూతనంగా వచ్చిన ప్రభుత్వంలోని సంబంధిత రాజకీయ నాయకులకు అప్పుడే మొక్కుబడులు, చెల్లుబడులు చేసే ప్రయత్నంలో మమ్మురంగా, రైల్వే కోడూరు లోని ఉద్యోగస్తులు ప్రయత్నాలు చేస్తున్నారని, నియోజకవర్గంలో భారీగా వినబడుతున్నాయి. ఇంతకాలంగా ఎంతోమంది బదిలీ కాకుండా ఈ ప్రాంతంలోనే పనిచేస్తూ కదలిక లేకుండా ఉంటున్నారు. అయితే గత ఎన్నికల ఫలితాల సందర్భంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన రాజకీయ నాయకులకు పత్తాసు పలుకుతూ వారి శరణు కోరుతున్నారు. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ ప్రభుత్వం అటువంటి పైరవీలు చెల్లవని బహిరంగంగా కొంతమంది చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలో పోలీసులు, పంచాయతీరాజ్, హౌసింగ్, ఎంపీడీవో, వెలుగు తదితర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఫెవికాల్ వీరులుగానే ఉంటున్నారు. కాగా ఈ ప్రాంతానికి అలవాటుపడ్డ ఉద్యోగస్తులు భారీగా నగదు చెల్లించైనా ఈ ప్రాంతంలోనే ఉండేందుకు రాజకీయ నాయకుల శరణు కోరుతున్నారు. ఇప్పటికైనా ఫెవికాల్ వీరులను ఈ నియోజకవర్గము నుండి బయట ప్రాంతానికి వెళితే అభివృద్ధిలో ఎటువంటి లోటుబాట్లు లేకుండా జోరుగా పని సాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగబోయే బదిలీల వీరులును తప్పక మారిస్తే నియోజకవర్గంలో మంచి పరిపాలన సాగుతుందని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
గురువారం
13 జూన్ 2024

# కులమే కొంప ముంచిందా?

**(మొదటి పేజీ తరువాయి)**అన్ని విధాలా ఉంది. ఇందుకు ఒకే ఒక్క అద్భుతమైన మార్గం సతీసమేతంగా ఆలయానికి రావడం! కానీ సరైన సలహాలు సూచనలు లేక ఇంటి ముందు ఆలయం సెట్టింగులు వంటి పొరపాట్లు చేశాడు. బీజేపీ శ్రేణుల పునాదులు బలపడిన తరువాతే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం మీద కిరస్థాని ముద్ర పడటం మొదలయింది. సనాతన హిందూ ధర్మాచారాలతో ఈ ముద్రను చెరిపేసుకునే అవకాశం జగన్మోహన్ రెడ్డికి ఉన్నప్పటికీ అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమయ్యాడు. ఇంకా... జగన్మోహన్రెడ్డి "రెడ్డి" అనే పదాన్ని ఉచ్చరించడానికి ఇబ్బంది పడ్డాడు. ఎందుకు ఇబ్బంది పడ్డట్టు? నా ఎస్సీ లు – నా ఎస్టీ లు – నా బీసీ లు – నా మైనారిటీ లు అంటూ రెడ్డి అస్తిత్వానికి ఎందుకు దూరమైనట్టు? బహుజనుల జనాభా ఎక్కువగా ఉంది కాబట్టి బహుజనుల మనిషిగా కనిపిస్తేనే విజయం తథ్యము అనుకున్నాడా? బహుజనులకు ఉచితాలు ప్రకటిస్తే తిరుగులేదు అనుకున్నాడా? ఇదే పొరపాటు! కాబట్టి క్షేత్రస్థాయిలో రెడ్డి యువత పూర్తిగా జగన్మోహన్ రెడ్డికి దూరమైపోయింది. ఈ రెడ్డి యువతలో రెండు వర్గాలు ఉన్నాయి.

**1. హిందూ భావజాలం మెండుగా ఉన్న రెడ్ల కుటుంబాలు.**

**2. రెడ్ల అస్తిత్వాన్ని తమ ఆత్మ గౌరవంగా భావించే రెడ్ల కుటుంబాలు.**

ఈ పరిస్థితిని జగన్మోహన్రెడ్డి అసలు అంచనా వేసుకోలేకపోయాడు. కానీ రెడ్డి సామాజిక వర్గాన్ని పక్కకు పెడుతున్నాను అనే స్పృహ మాత్రం అతడికి ఉన్నది. కాబట్టి ఒక రెడ్లు దూరమైతేనేం ప్రజలంతా నా వెంటే ఉన్నారు అనే మితిమీరిన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు. ఈ ఆత్మవిశ్వాసమే ఇప్పుడు అతలాకుతలం చేసింది. మొత్తానికి రాజకీయంగా కులం అనేది కుటుంబంలా పనిచేస్తుంది అనేది నిరూపించబడింది కాబట్టి, రెడ్ల ఐక్యతతో ముందుకు నడిస్తేనే రచ్చ గెలవగలం అనేది కఠినమైన సత్యమే. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, వంటి నాయకులు కులానికి ఎంత దగ్గరగా ఉన్నారో విజయానికి కూడా అంతే చేరువయ్యారు. వాళ్లకు ఓటేసిన దళిత బహుజన మైనారిటీలు వాళ్లతో పాటుగా వాళ్ళ కులాన్ని కూడా గౌరవిస్తూ ఓటేశారు. భారతదేశ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి కులం ఉంటుంది కాబట్టి, నాయకుడిగా నిన్ను మెచ్చిన ప్రజలు నీ కులాన్ని కూడా మెచ్చుతారు అనే నిజాన్ని మర్చిపోవద్దు. రెడ్డి అంటే దుర్మార్గుడు దుష్టుడు నీచుడు నికృష్టుడు అని ఏ నిఘంటువు కూడా అర్థం చెప్పలేదు. రెడ్డి అంటే పాలకుడు పాలించేవాడు అని మాత్రమే అర్థం చెప్పింది. చరిత్రలో నియంతలుగా ఉన్న రెడ్లు ఉండవచ్చు. ఆ నియంతల కింద దళిత బహుజన మైనార్టీలు అనుచరులుగా బతికి ఉండవచ్చు. కానీ ఇంత మాత్రానికి మొత్తం సామాజిక వర్గాన్ని తప్పు పట్టడం చారిత్రక తప్పిదం. ఈ క్రమంలో ఒక రెడ్డి రెడ్డిగా బతకడానికి భయపడటమో లేదా అదొక బూర్జువా వ్యవస్థగా భావించడం అంతకన్నా తప్పిదం.కానీ.. అన్నివిధాల ఆరితేరి కూడా రెడ్డి అనే పదాన్ని నిషేధించుకున్న పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి, కొండపల్లి సీతారామిరెడ్డి, ముద్దసాని కోదండరామిరెడ్డి లు ఉన్నారు. వీళ్లంతా తమ పేరులోని రెడ్డిని మాత్రమే నిషేధించుకున్నారు. కానీ బతుకంతా రెడ్డి కులంతోనే ముడిపడి ఉన్నది. కాబట్టి నిషేధం శాశ్వతం అనబడలేదు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో రెడ్లను పక్కకుపెట్టిన జగన్మోహన్రెడ్డి ఇకనైనా తన పద్ధతి మార్చుకోవాల్సిన అవసరం ఉంది. తమ అస్తిత్వాన్ని తాము గౌరవిస్తూ... ఎదుటివారి అస్తిత్వాన్ని కూడా అంతే గౌరవిస్తూ... ముందుకు సాగిపోతే ఏ నాయకుడు కూడా ఫెయిల్యూర్ కాలేడనే వాస్తవాన్ని గ్రహించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కమ్మ కులానికి చెందిన చంద్రబాబు నాయుడు తన క్యాబినెట్లో రెడ్లకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా, జగన్మోహన్రెడ్డి క్యాబినెట్లో కనిపించలేదు. 2019లో జగన్మోహన్రెడ్డి గెలవగానే మరో 20 ఏళ్ల పాటు తన పదవికి గట్టి పునాదులు వేసుకున్నాడు అని జనమంతా అనుకున్నారు. కానీ గెలిచిన తరువాత మంత్రివర్గ కేటాయింపులు చూసి అందరూ పెదవి విరిచారు . సామాజిక సమీకరణ అంటూ సమర్థులైన పవర్ఫుల్ రాజకీయాలు నడిపే రెడ్లను పక్కకు పెట్టి, కేవలం పదవులు అనుభవించి వెళ్ళిపోయే పేలవ రాజకీయనాయకులకు పెద్దపీట వేశాడు. ఇది జగన్మోహన్రెడ్డి చుట్టూ ఉన్న పనికిమాలిన సలహాదారుల ఉచిత సలహాలు కావచ్చు. ఇదే జగన్మోహన్రెడ్డి సర్కార్ పై రెడ్ల అంతరంగంలో పడిన మొదటి దెబ్బ. పార్టీ నాయకుడిగా జగన్మోహన్రెడ్డి పాదయాత్రలు చేసినా, నిరాహార దీక్షలు చేసినా, జన సమీకరణ కోసం.... సభలు సమావేశాలు యాత్రలు విజయవంతం కావడం కోసం.... ఎందరో రెడ్లు తమ కోట్లాది రూపాయల ఆస్తుల్ని అమ్ముకున్నారు. కానీ ఈ రెడ్లనంతా పక్కకు పెట్టిన జగన్మోహన్రెడ్డి ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నాడు. పదవులు అనుభవించిన వాళ్ళు ఇప్పుడు అందుబాటులో కూడా లేరు. ఉన్నా కూడా శక్తివంతమైన రాజకీయాలు నడపలేరు.... జనాన్ని నడిపించలేరు. ఖర్చులు పెట్టలేరు. నాయకత్వాలు వహించలేరు. పరాన్నజీవులుగా ఆధారపడే వాళ్లను తనకు అండ దండ అనుకోవడం జగన్మోహన్రెడ్డి ఘోర తప్పిదం.. గ్రామాలను రాజకీయంగా శాసించిన రెడ్లు ఉన్నారు. రాజకీయ ప్రాబల్యం వహిస్తూ తమ ప్రభావంతో బహుజనుల్ని నడిపిస్తున్న రెడ్లు నేటికి ఉన్నారు. కానీ ఇవేమీ జగన్మోహన్రెడ్డి పట్టించుకోలేదు. కాబట్టే మితిమీరిన ఆత్మవిశ్వాసంతో –" పైన పచ్చని ఆకుల్ని నమ్ముకుని కింద వేళ్లను తుంచేసుకోవడం అమాయకత్వమో.... అత్యుత్సాహమో ! ఆత్మ విమర్శ చేసుకోవాలి. సురవరం ప్రతాపరెడ్డి, బీసీ సంఘాలకు అధ్యక్షత వహించాడు. రావి నారాయణరెడ్డి హరిజన సంఘాలకి కార్యదర్శిగా అధ్యక్షుడిగా పనిచేశాడు. తన 500 ఎకరాల పొలాన్ని హరిజనులకు కూడా రాసిచ్చాడు. భూదాన్ రామచంద్రారెడ్డి కూడా 100 ఎకరాలు హరిజనుల కోసం దానంచేసి మరో తొమ్మిది వందల ఎకరాలని సేకరించి విరాళంగా ప్రకటించాడు. వీళ్లంతా దాతృత్వాన్ని నాయకత్వాన్ని కొనసాగిస్తూ రెడ్లుగానే బతికారు. తాము రెడ్లం అని చెప్పుకోవడానికి ఏనాడు ఇబ్బంది పడలేదు. రెడ్డి అంటే నాయకుడు అని తమ ఉనికిని ఉదాహరణగా నిరూపించారు. కానీ జగన్మోహన్రెడ్డి "రెడ్డి" పదాన్ని మాట్లాడటానికి భయపడుతూ .... రెడ్డిగా చెప్పుకోవడానికి తడబడుతూ... ఆదరించడానికి అసహనం చూపిస్తూ... తగిన మూల్యం చెల్లించుకుంటున్నాడు. ఏది ఏమైనా – రెడ్డిగా చెప్పుకుంటే...రెడ్డిగా బతికితే... బహుజనులు దూరమైపోతారు. అనుకోవడం అతిపెద్ద గ్రహపాటు. అట్లాగే కులగజ్జి కులపిచ్చి వంటి అతిదుర్గంధం అవసరం లేదు. కులాభిమానం అనే ఏ మనిషికైనా తప్పనిసరిగా అవసరమే. సామాజిక పరిస్థితుల్లో కుల కాట్లాటలు ఉండవచ్చు. కానీ రాజకీయ పరిస్థితుల్లో కుల ఐక్యతను మించిన బలం మరొకటి లేదు.

**–ఉద్యోగులు – నిరుద్యోగులు**

ఇది పరాజయమా? ప్రజల చేతిలో పరాభవమా? అని ప్రశ్నించుకుంటే ప్రభుత్వ ఉద్యోగుల చేతిలో పరాభవం అని కూడా చెప్పుకోవచ్చు. ఉద్యోగుల డిమాండ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. నోటిఫికేషన్లు నిర్లక్ష్యం చేశాడు.

CPS రద్దు చేస్తానని చేయకపోవడం....

PRC 23% ....2023 ఆగస్టు నుంచి కొత్త PRC మాట్లాడకపోవడం....

DA లు 10 వరకు పెండింగ్ ఉండడం....

DA అరియర్స్ ఇవ్వకపోవడం

AP పోలీసులకు SLS and ASLS చెల్లించకపోవడం....

TA లు పెండింగ్ ఉండడం

ఈ ఉద్యోగుల విషయంలో సజ్జల రామకృష్ణారెడ్డి సలహాలు జగన్మోహన్రెడ్డిని పూర్తిగా తప్పుదోవ పట్టించాయి. "ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఒకసారి బయటకు వచ్చి మళ్లీ గెలిస్తే మీ అవసరాలు తప్పకుండా తీరుస్తానని ఒక్క హామీ ఇస్తే చాలు... "అంటూ ఉద్యోగులు ఎదురు చూశారు. కానీ సజ్జల రామకృష్ణారెడ్డి వంటి సలహాదారులు జగన్మోహన్ రెడ్డికి తప్పుడు సలహాలు ఇస్తూ ఉద్యోగులతో కలవనీయకుండా చేయడం శోచనీయం. ముఖ్యమంత్రి అంటే ప్రజల కోసం పాలన కోసం వచ్చిన ప్రజలమనిషి. కానీ ఏసీ గదుల్లో కూర్చునే సలహాదారులు జగన్మోహన్రెడ్డిని ప్రజల మధ్యకే రానివ్వలేదు. అంతేకాదు ధనుంజయరెడ్డి వంటి సలహాదారులు ఉద్యోగులకు అధికారులకు మాత్రమే కాదు, ఎమ్మెల్యే లకు సైతం జగన్మోహన్రెడ్డి తో భేటీకి అపాయింట్మెంట్ ఇవ్వలేదు. కాబట్టి జగన్మోహన్రెడ్డి ఇప్పటికైనా ఇటువంటి సలహాదారుల్ని పక్కకు పెట్టడం తక్షణ అవసరం.

**సోషల్ మీడియా**

పనిలో పనిగా సోషల్ మీడియా గురించి కూడా ఒక మాట మాట్లాడుకుందాం. అభివృద్ధి ప్రచారాలకు సోషల్ మీడియాకు మించిన వేదిక మరొకటి లేదు. సోషల్ మీడియా మనకు మూడు విధాలుగా అందుబాటులో ఉన్నది. మొదటిది – ఒక వ్యవస్థ ఆధీనంలో ఉన్న అధికారిక ఛానళ్ళు, రెండవది – దినపత్రికలు. మూడవది – ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టా, వాట్సాప్ వంటి సామాన్యుడికి సైతం అందుబాటులో ఉన్న పై రెండింటి కన్నా శక్తివంతమైన మాధ్యమాలు. ఒక వ్యవస్థ ఆధీనంలో నడిచే ఛానళ్లు రాజకీయ శిబిరాలు మాత్రమే. ఏ పార్టీకి బాకా ఊదే ఛానళ్ళు ఆపార్టీ గురించి అరచేతిలో వైకుంఠం చూపిస్తూ.... ఉన్నవి లేనివి అతిశయోక్తులతో ప్రచారం చేస్తాయి. ప్రత్యర్థుల్లో మంచిని కూడా అవాకులు చవాకులతో నాశనం పట్టిస్తాయి. ఈ క్రమంలో విద్య విషయంలో కేరళతో పోటిపడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధిని సాక్షి ఛానల్ అనుకున్నంతగా ప్రచారం చేయలేదు. కంచ ఐలయ్య వంటి మేధావులు మాట్లాడుతూ....దిగువ మధ్యతరగతి పేద విద్యార్థుల చదువు కోసమైనా ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వం మళ్లీ రావాలి అని ఆశించిన వీడియో కూడా పెద్దగా ప్రచారం పొందలేదు. సోషల్ మీడియాలో వైఎస్ఆర్సిపి శ్రేణుల పోస్టుల్లో కూడా ఇటువంటి వీడియోలు పెద్దగా ప్రాచుర్యం పొందలేదు. జగన్మోహన్రెడ్డి ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కూడా దాదాపుగా పెద్దగా ప్రాచుర్యం పొందలేదని చెప్పవచ్చు.. పాలన భవనాన్ని నిర్మిస్తున్న సమయంలో ఉవ్వెత్తున విమర్శలు ఎగిసి పడ్డప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టే క్యాడర్ కూడా కనిపించలేదు. ఋషికొండను గుండు గీస్తున్నాడని ప్రతిపక్షాలు మొత్తుకుంటుంటే... కనీసం ఉదాహరణ కోసమైనా చరిత్రను గుర్తుచేసే అంశాలను ఎవరు కూడా ప్రస్తావించలేకపోయారు. చరిత్రలో రాజ్యపాలన కోసం నాలుగు విధాల దుర్గాలను నిర్మించుకునే వాళ్ళు జలదుర్గం, గిరిదుర్గం, స్థలదుర్గం , వనదుర్గం, వీటిలో జలదుర్గం-గిరిదుర్గం పాలన సౌలభ్యానికి అనుకూలమైనవి. ఈనేపథ్యంలో మా జగనన్న గిరిదుర్గం నిర్మిస్తున్నాడు అనేమాట కూడా చెప్పలేకపోయారు? కొండవీటి రెడ్డి రాజుల కొండవీడు దుర్గం, కుతుబ్షాహీల గోల్కొండ దుర్గం, భువనగిరి దుర్గం ఇందుకు ఉదాహరణలు. అట్లాగే రోడ్డు రవాణా వ్యవస్థ గురించి మాట్లాడితే .... ఒక రోడ్డు వేస్తే 15 నుండి 20 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉంటుంది. మరి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రోడ్ల దుస్థితిని ఎత్తి చూపినప్పుడు ఆ రోడ్డు ఎవరి హయాంలో వేశారు ఎప్పుడు వేశారు అనే అంశాలను కూడా పెద్దగా ఫోకస్ చేయలేకపోయారు. అయినప్పటికీ ఇవన్నీ ఓటమి మీద పెద్దగా ప్రభావం చూపించిన అంశాలు కావు.

**అభ్యర్థులు**

అభ్యర్థుల గురించి కూడా మాట్లాడితే.... దాదాపు 60 – 70 నియోజకవర్గాల వరకు రెడ్లు రాజకీయంగా ప్రభావం చూపించగలరు. కానీ కులం లేదు మతం లేదు అంటూ చాలాచోట్ల అభ్యర్థుల్ని మార్చడం , నియోజకవర్గాలు మార్చడం, పార్టీకి ప్రతికూల వాతావరణాన్ని తెచ్చిపెట్టింది. గెలిచే అభ్యర్థుల్ని పక్కకు పెట్టి కులాల పేరుతో టిక్కెట్లు కేటాయించడం కూడా కొంపముంచింది.

**గ్రామస్థాయి రాజకీయాలు**

గ్రామస్థాయి రాజకీయాల్లో కూడా జగన్మోహన్ రెడ్డి తనదైన ముద్రను చూపించాలనుకుంటూ కుల సమీకరణలు చేశాడు. సమర్థుల్ని పక్కకు పెట్టాడు. ఇక్కడ కార్యకర్తలని పెద్దగా పట్టించుకోలేదు అనే వాదన కూడా వినిపిస్తున్నది.

**మార్పు – క్షమాపణ**

"నేను మారిపోయాను" అనే మాట చంద్రబాబు నాయుడు నుండి వింటున్నాం. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి...నాలుగవమారు పాలన పగ్గాలుపట్టిన చంద్రబాబునాయుడు వంటి సీనియర్ నాయకులు "నేను మారిపోయాను" అనడం ఒకరకంగా వంచన. కానీ జనాలు ఇవేమీ పట్టించుకోరు. రాజకీయ దురాభిమానం కులాభిమానం మాత్రమే జనాలను ప్రభావితం చేస్తాయి. ఇది కూడా జగన్మోహన్రెడ్డి పరిశీలించాలి. తన తప్పుల్ని ఒప్పుల్ని సింహావలోకం చేసుకోవాలి.

**కుల జొరబాట్లు**

కూటమి విజయంతో అటు కమ్మ కులస్తులు ఇటు కాపు కులస్తులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో వివిధ స్థాయిలో పాగా వేయడానికి సిద్ధంగా ఉన్నారు... వేయడం ప్రారంభమైంది.... వేస్తున్నారు కూడా.. కానీ ఇటువంటి నమ్మకం కిందిస్థాయిరెడ్లకు జగన్మోహన్రెడ్డి ఇవ్వలేకపోయాడు. పై స్థాయిలో అనుకూలస్తులకు ఇచ్చి ఉండవచ్చు. కానీ చాలావరకు గ్రామస్థాయిలో రెడ్లకు ఆలనా పాలన అండ దండ పూర్తిగా కరువైపోయాయి అనేది వాస్తవం.

**ఓట్లు – పోట్లు**

వైయస్సార్సీపి పార్టీ సమాధి అయిపోయింది అంటూ కొందరు విసురుతున్న వ్యంగ్యాస్త్రాలు అసంబద్ధమైనవి. ఈసీ వివరాల ప్రకారం టీడీపీకి 1.53 కోట్లు, వైసీపీకి 1.32 కోట్ల ఓట్లు పోలయ్యాయి. జనసేన పార్టీకి 28 లక్షలు, బీజేపీకి 9.5 లక్షల ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ 5.8 లక్షల ఓట్లు దక్కించుకుంది. పూర్తి లెక్కలు చూస్తే....పోలైన ఓట్లలో కూటమికి 1,53,84,576 ఓట్లు వస్తే, వైఎస్ఆర్ సీపీకి 1,32,84,134 మంది ఓట్లు వేశారు. 20 లక్షల ఓట్లు తేడా ఉన్నది. 20 లక్షల తేడాతో సమాధి అయ్యే పరిస్థితి లేదు. సంస్థాగతంగా బలంగానే ఉంది. భవిష్యత్తులో పుంజుకునే పరిస్థితి ఉన్నది. కాగా ఈ 20 లక్షల తేడాలో ఉద్యోగుల ఓట్లు, రెడ్ల ఓట్లు ఉన్నాయి. ఇవే వైయస్సార్సీపీని అధికారానికి దూరం చేసాయి. ఏది ఏమైనా జగన్మోహన్రెడ్డి ఓడిపోయాడు. ఇప్పుడు ప్రతివాడు ఎత్తిచూపేవాడే అవుతాడు. ఇటువంటి పరిస్థితులు అన్నింటినీ ఎదుర్కొంటూ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ఒక సునామీలా ముందుకు రావాలంటే... కేవలం ఏసీ గదుల్లో కూర్చుని ప్రజల నాడిని అంచనా వేసే సలహాదారుల్ని పక్కకు పెట్టాలి. జనాల్లో తిరిగే నిజమైన నాయకుల్ని కార్యకర్తల్ని తన చుట్టు పెట్టుకోవాలి. ఇందుకు పైన సూచించిన అంశాలని జగన్మోహన్రెడ్డి ఒక మెట్టు దిగి ఒకసారి పరిశీలించాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నరసాపురంలో మలేరియా మాసోత్సవాలు

**-సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి**

**కాశినాయన సూర్య వాస్తవం:** కడప జిల్లా కాశినాయన మండల కేంద్రమైన నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం మలేరియా వారోత్సవాలు నిర్వహించినట్లు సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ఫ్రైడే డ్రైడే లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న నీటి తొట్లు, సంప్ లు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, నీటి డ్రమ్ములు, బానలు మొదలగు నిత్యము ఉపయోగించుకొనే పరిసరాలపై శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు తెలియపరచాలన్నరు. అలాగే ప్రతి నీటి తొట్లపై మూతలు వుండేలా జాగ్రతలు తీసుకోవాలని తెలియ చేయాలన్నారు. నివాసాల చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తెలియచేయాలని సూచించారు. ఈ నెల చివరి వరకు అన్ని గ్రామాల్లో మసోత్సవాలు నిర్వహించి నిత్యం ప్రజల్లో వుంటూ ప్రజలకు దోమల పట్ల అవగాహన కల్పించి నివాస పరిసరాల్లో దోమలను నియంత్రించే విధానాలను డేమొనిస్టేషన్ చేసి దోమలు అభివృద్ధి చెందుతున్న కారణాలు చూపించి ప్రజలను మనము ఎక్కువ చైతన్యవంతులను చేయ గలిగితే దోమల ఎదుగుదల ను ప్రజల భాగస్వామ్యంతో, నియంత్రించవచ్చునని పోరుమామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అశా కార్యకర్తలు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డుపై నిలిచిన నీరు- పట్టించుకోని అధికారులు..!

– ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



మనే రామ్ పల్లెలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల పరిధిలోని మనేరంపల్లె గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారిలో పాఠశాల వద్ద నీరు పూర్తిగా నిలవడంతో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు . గత పది రోజుల నుంచి వర్షం కురుస్తున్న కారణంగా అక్కడ నాలుగు అడుగుల లోతు నీరు నిలవడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి వర్షం పడినప్పుడల్లా ఇలాగే ఉంటోందని ఆ దారిలో వెళ్లే గొల్లపల్లె, చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె మదిరేపల్లె, బాలయపల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు చూసిన పట్టించుకోలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనానీరునిలువ లేకుండా చూడాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న రాయలసీమాసమితి

**పోరుమామిళ్ల సూర్యవాస్తవం :** పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని రాయల సేవా సమితి ఆధ్వర్యంలో పోరుమా మిళ్లలోని శ్రీ బైరవ స్వామి గుడి దగ్గర జనసేన గెలిచిన 21 ఎమ్మెల్యేలకు రెండు ఎంపీలకు సభ్యులకు గుర్తుగా స్వామివారి ముక్కు బడితీర్చుకున్నారు. 23టెంకాయలు స్వామివారికి సమర్పించి, 23 మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయల సేవా సమితి అధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, కార్యదర్శి పొన్నబోయిన నరేష్ బాబు రాయల్, ప్రధాన కార్యదర్శి పాపులేటి చంద్ర రాయల్,సభ్యులుపురంబాలకృష్ణ,ఆవులసత్యం,ప్రసాదు పాల్గొన్నారు.



## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సత్య కుమార్ ఇంటి వద్ద సంబరాలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ప్రొద్దుటూరు ముద్దుబిడ్డ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ ధర్మవరం ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసిమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సత్య కుమార్ ఇంటి వద్ద ప్రొద్దుటూరు బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు వంకదారనరేంద్రరావు,జిల్లాఉపాధ్యక్షుడుభూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పొద్దుటూరు మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎన్ కుమారి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, ఓ బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు చెన్నా మోహన్, జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సంజీవ గౌడ్, రాజుపాలెం మండల అధ్యక్షుడు నరసింహులు, ప్రొద్దుటూరు ఇన్చార్జి బోరేడు సుధాకర్ రెడ్డి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని : ఆర్ఎస్‌యు నిరసన

ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్




**కడప సూర్య వాస్తవం :** నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని కడప నగరం స్థానిక అప్సర సర్కిల్ ప్రాంగణంలో బుధవారంఆర్ ఎస్ యు కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్మాట్లాడుతూ2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయ స్థాయిలో నిర్వహించినటువంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో67 మంది విద్యార్థులకి720కి720 మా ర్కులు వచ్చి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యా ర్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయి. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితా లని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుంది.దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షలను నిర్వహించి నటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్గా మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి. నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు. ఆర్ ఎస్ యు నాయకులు కుమార్. సందీప్. శ్యాంసుందర్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసైనికులు



**పోరుమామిళ్ల సూర్యవాస్తవం :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పోరుమామిళ్లలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు వేడుకలు నిర్వహించారు. జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి శీలంశెట్టి లక్ష్మీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని, కేక్ కట్ చేసి జనసేన కార్యకర్తలకు నాయకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం లభించడం ఎంతో సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ్మోహన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిజాయితీతో కూడుకున్న నాయకుడని రాష్ట్రానికి ఆయన ద్వారా మేలు జరుగుతుంది అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ శీలంశెట్టి లక్ష్మీదేవి, నగిరి రమణయ్య, రాళ్ళపల్లి ప్రసాద్,రామాయణపు రామమోహన్, బొల్లు వెంకటసుబ్బయ్య,షేక్ ఇమ్రాన్, సలీం, ముజాహిద్దీన్, లక్కిడి వంశీ, సగిలి వినోద్ లకిడి రామ్ చరణ్, శీలంశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

## ఎంపీఆర్ డ్యాం సమగ్ర పరిశీలన

– డ్యాం,కాలువల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) :** గార్లదిన్నె మండలంలోని ఎంపీఆర్ (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) డ్యాంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. బుధవారం ఎంపీఆర్ డ్యాంను పరిశీలించి డ్యాంలో నీటి నిల్వ, పూర్తిస్థాయి నీటిమట్టం, ఈ సీజన్లో ఎంత నీరు వచ్చే అవకాశం ఉంది, కాలువల పరిస్థితి, ఆయకట్టు ఎంత ఉంది, గెస్ట్ హౌస్ ల స్థితిగతులు, తదితర అన్ని రకాల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ ఆర్ డ్యాం, కాలువల ఆధునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డ్యాం కింద కాలువల పరిశీలనకు అవసరమైన లస్కర్ల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డ్యాం గేట్ల మరమ్మతులు చేయించేలా చూడాలన్నారు. డ్యాం వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాల న్నారు. డ్యాం పరిధిలో ఉన్న రెండు కాలువల కింద 77 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రతి సీజన్లోనూ పూర్తిస్థాయిలో ఆయ కట్టుకు నీరందిస్తున్నారా లేదా అనేది ఆరా తీసి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీఆర్ డ్యాం నుంచి గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగించాలన్నారు. డ్యాం నుంచి ఎలాంటి లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. ఈ సంవత్సరం డ్యాం కింద నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఈఈ వెంకటరమణారెడ్డి, తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, సీఐ శ్రీధర్, ఎస్సై గౌస్, డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి సోమశేఖర్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘనంగా సన్మానం

హోంగార్డు దంపతులను సత్కరించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైమ్ ( సూర్యవాస్తవం) :** నాలుగు దశాబ్దాలు పైబడి జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు ఎస్ ఎ రహిమాన్ ( హెచ్ జి నంబర్ 94 )ను ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి హోంగార్డు దంపతులకు తన ఛేంబర్లో పూలమాల వేసి... శాలువ కప్పి సత్కరించారు. 1983 సంవత్సరంలో హోంగార్డుగా చేరి మంచి సేవలు అందించిందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ మధు, తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన టిడిపి శ్రేణుల సంబరాలు



**బద్వేలు (సూర్య వాస్తవం):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం బద్వేలు వ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారన్నీ తిలకించ చేందుకు టిడిపి నేతలు పెద్దలు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఎల్ఈడి స్ర్కీన్ ఏర్పాటు చేశారు ప్రమాణ స్వీకారం సందర్భంగా బద్వేలు పట్టణాంలో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున బాణాచాంచ పేల్చుతూ సంబరాలలో మునిగితేలారు అనంతరం కేక్ కట్ చేసి అభిమా నాన్ని చాటుకున్నారు పట్టణమంతా పశుమయం అయింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జై మంత్రి పవన్ కళ్యాణ్ జై అంటూ కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం అన్న క్యాంటీన్ ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఊహించిన రీతిలో కూటమికి మెజార్టీ రావడంతో కూటమి శ్రేణులు ఆనందంతోసంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగళరెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ బాషా బిగ్ బాస్ జీవీ సుబ్బారెడ్డి సింగసాని గురు రాజా పాటూరు నరసింహారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డి శివశంకర్ రెడ్డి రామిరెడ్డి జయ చంద్రారెడ్డి లాయర్ ప్రసాద్ భూపాల్ రెడ్డి వంకేల సుబ్బరా యుడునరసింహ నాయుడు నాగభూషణం మిత్తకా యల రమణ కాట్రాజు హుస్సేన్ పేరా కొంకుల రామకృష్ణ రవి సన్నీ బోయిన సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా

గురువారం
13 జూన్ 2024

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**పులివెందుల అర్బన్ సూర్యవాస్తవం** : పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అజెండా లో అంశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో పులివెందులలో జగన్మోహన్ రెడ్డిని జిల్లా ఎంపీ అవినాష్‌రెడ్డినిఅత్యధికమెజారిటీతోగెలిపించినందుకుముందుగా ధన్యవాదాలు తెలియజేస్తూ, గత ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి హయాంలో పాడనిధుల నుండి నిధులు వచ్చేవని ఇప్పుడు బహుశా రావచ్చు రాకపోవచ్చు, ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్ సమస్యలపై సత్వరమే కృషి చేయడం జరిగిందని, ఇప్పుడు నూతన ప్రభుత్వం ఏర్పడుతున్నప్పటికీ గతంలో మాదిరిగానే ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరు ఎటువంటి విభేదాలకు వెళ్లకుండా ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి వార్డు కౌన్సిలర్ పనిచేసే జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో 33 మంది కౌన్సిలర్లు కో ఆప్షన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి అభిమాన నాయకుడు



**మైదుకూరు (సూర్య వాస్తవం) :** పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గంఎమ్మెల్యేగావిజయవాడ నందు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆదిరెడ్డిపల్లె పంచాయతీ ముదిరెడ్డి పల్లె సుగాలితండా నుండి అభినందనలు తెలియజేశారు.కాలువగుర్రప్పలెక్చరర్ఆధ్వర్యంలోకొండరుసు నరసిం హులు మూడే లాలె నాయక్ నంద్యాల చిన్నయ్య అడ్వకేట్ కానం వెంకట సుబ్బయ్య సాంబమీడియావారుఅభినందనలుతెలియజేయడంజరిగింది.అలాగే ఏలూరు పార్లమెంటుసభ్యులైనటువంటి పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేష్‌నిగౌరవపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.



## ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** ప్రపంచ వ్యాప్తంగా జూన్ 12 న వ్యతిరేక దినోత్సవంలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్య రాజ్య సమితి ప్రత్యేక భాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ 2002లో ప్రపంచ బాలకార్మికవ్యవస్థకువ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకొని రావడానికి, వారినిపనిలోకాకుండాబడిలోచేర్పించేందుకుమంచి పౌష్టికా హారం అందించి అభివృద్ధి ప్రథంలో నడిపించేందుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ దినోత్సవం ప్రతి ఏడాది జూన్12నప్రపంచబాలకార్మికవ్యవస్థవ్యతిరేకదినోత్సవం జరుపుకుం టారు. బాలకార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరుపుకుంటారు.జూన్ 12న వేసవి సెలవులుతర్వాతవిద్యార్థులందరికీ స్కూల్ ప్రారంభం అవుతాయి. చిన్నారులనుపనిలొ చేర్చడానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమానికి ఉత్ప్రేరకంగా పనిచేయడమే దీని లక్ష్యం అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టిడిపి శ్రేణులు వెంకట్రామిరెడ్డి



**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో బిసి కాలనీలో టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి మంచినీటిని వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగాబ్రాహ్మణపల్లిలో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ పూర్తిగా మరమ్మత్తులకు నోచుకుని ప్రజలకు మంచినీటి సౌకర్యార్థం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నటువంటి కాలనీ వాసులకు తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి చొరవ తీసుకొని 52,000 ఖర్చుతో మరమ్మత్తులు నిర్వహించి కాలనీ వాసులకు మంచినీరు అందేలా చర్యలు చేపట్టి నేడు వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించి మంచినీటిని కాలనీవాసులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లా డుతూ బుధవారం చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణాలు చేపడుతున్న నేపథ్యం లో వరుణదేవుడు వాన జల్లుల రూపంలో అక్షింతలు చల్లి ఆశీర్వదించారని, రానున్న రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెంది సకాలంలో వర్షాలు కురిసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపే విధంగా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తాడని, అదేవిధంగా పులివెందుల మున్సిపాలిటీలో బీటెక్ రవి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో అధికారులను సమన్వయ పరచుకుని అభివృద్ధి పరుగులు తీయడం ఏటువంటి సందేహము లేదు అని ధీమా వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా కాలనీవాసులు వెంకటరామిరెడ్డికి విశాల్వతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి బీసీ కాలనీ ప్రజలు టిడిపి శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్లలో స్కూల్‌ను నడుపుతున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలి






**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్లలో నడుపుతున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని బుధవారం నాడు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల దగ్గర ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ అనంతపురం నగరంలో అపార్ట్మెంట్లలో విద్య సంస్థలు నడుపుతున్న భాష్యం స్కూల్లో సీట్ చేయాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ బిల్డింగ్లలో నడుపుతున్న వాటికి గ్రౌండ్ లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇష్టానుసారంగా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేస్తున్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. భాష్యం పాఠశాలలో పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కుతూ రకరకాల కోర్సులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్సుకు ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యాసంస్థల వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసిన చూసీచూడనట్టు వివరిస్తు న్నారని జిల్లా విద్యాశాఖ అధికారుల పైన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టికను నగరంలో ఏ విద్యాసంస్థలు పాటించకుండా ఆ ఫీజు పట్టికను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్ ను వెంటనే సీట్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంతు రాయుడు వంశీ మంజునాథ్ ఉమా మహేష్ హరికృష్ణ హర్ష శేఖర్ రారాజు ఆనంద్ నిశాంత్ కార్తీక్ యశ్వంత్ కుమార్ అభి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

> - పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలి
> - సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల
> - నగరంలో విచ్చలవిడిగా పాఠశాలలకు అనుమతులు ఇచ్చిన డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి

# ఇసుక రీచ్‌లలో అవినీతికి పాల్పడిన ఏపీఎండీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఓబులువారిపల్లి (సూర్య వాస్తవం) :** గత ప్రభుత్వంలో ఇసుక రీచ్‌లలో అధికారులు చేసిన అవినీతి పైన విచారణ జరపాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన,మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ ద్వారా ఇసుక అమ్మకాలు చేపట్టడం జరిగినది, అయితే ఇదే వరంగా భావించిన ఏపీఎండీసీ అధికారులు కొంత మంది ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కు అయి వీరికి కేటాయించిన దగ్గర ఇసుక తవ్వకాలు జరుపకుండా వేరే ప్రాతంలో ఇసుక తవ్వకాలు జరిపారు ఇందుకు ఆ అధికారులకు కాంట్రాక్టర్ భారీగా ముడుపులు ఇచ్చారని ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీ చేసి ఏపీఎండీసీ అధికారుల పై కేసులు కూడా పెట్టడం జరిగినది, అయితే వారి పైన ఏపీఎండీసీ యజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. 28 వేల క్యూబిక్ మీటర్లు అక్రమ రవాణా, జరిగిందని,వారి పైన కేసులు ఉన్నా కూడా వారిని, హెడ్ ఆఫీస్ లో, గత నెల రిటైర్మెంట్ చేసి, వారికి రావలసిన డబ్బును వారికి ఇచ్చి పంపించారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉందో విచారించి సంస్థకు ప్రభుత్వానికి నష్టం కల్పించిన అధికారులను శిక్షించాలన్నారు. ఈ విషయంపై, ఆ అధికారిపై రిటైర్మెంట్కు ముందే, ఎండి గారికి, సిఐటియు ఫిర్యాదు చేసిందని, గుర్తు చేశారు. రిటైర్మెంట్ అయి వెళ్లిన అధికారులను సైతం శిక్షించాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఇసుక రీచ్ లలో ఏపీఎండీసీ యాజమాన్యం వారు సీసీ కెమెరాలు పెట్టకుండానే, వే బ్రిడ్జి లు ఏర్పాటు చెయ్యకుండానే, చేసినట్టు చూపించి కోట్లరూపాయలు ఏపీఎండీసీ సొమ్మును కాజేసిన అప్పటి యండి మధుసూదన్ రెడ్డి పై విచారణ జరిపి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన తెలిపారు ఇసుక రీచ్ ల కోసం, దాదాపు 42 కోట్లు సీసీ కెమెరాల కుంభకోణం, జరిగినట్లు, ఆరోపణలు, రావడంతో ఎనిమిది నెలలకే ఎండిని, ఫైబర్ నెట్ కి బదిలీ చేశారన్నారు. ఈ విషయంపై, గతంలోనే, సిఐటియు ఆందోళన చేసిందని, చర్యలు మాత్రం తీసుకోలేదు అన్నారు. నూతన ప్రభుత్వం అయినా, విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం, ఏపీఎండిసి నిధులు రికవరీ చేయాలనుకోరారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత, నిధుల విడుదల పైన, కాంట్రాక్టుల పైన, కోడు ఉల్లంఘించి, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చిన, అగ్రిమెంట్లపై విచారణ జరపాలన్నారు. దీనికి సంబంధించి,లావాదేవీలు,మంగంపేట బ్రాంచ్ లోను, సీసీ కెమెరాల, పూటేజిని భద్ర పరచాలని, దీన్ని డిలీట్ చేస్తే సిపిఓ బాధ్యత వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో, సిఐటియు ఉపాధ్యక్షులు,ఎం సుబ్బరామయ్య, కోశాధికారి, కే హరి నారాయణ, పాల్గొన్నారు.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి ఓబులు

**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున సబ్ యూనిట్ అధికారులు అందరూ తమ తమ ప్రాంతాలలో నిత్యం పర్యటిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ప్రజలు దోమకాటు బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని డిఎంఓ కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఓ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం కింద దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా వచ్చే మలేరియా, బోద వ్యాధి, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గునియా వంటి వ్యాధులు రాకుండా జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బందిని మమేకం చేసుకుంటూ గ్రామపంచా యతీ సిబ్బంది సహాయ సహకారాలతో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత సబ్ యూనిట్ అధికారులపైన ఉన్నదన్నారు. జూన్ మాసమంతా జిల్లాలోని ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక చోట మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాల ర్యాలీతోపాటు ఆ ప్రాంత ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పట్టణ గ్రామీణ ప్రాంతాలలో సాయం కాలంపూట క్రమంతప్పకుండాఫాగింగ్ చేయాలన్నారు. అపరిశుభ్రమైనవాతావరణంలోమురికికుంటలలో దోమలకుఆలవాలమైన చోట ఆయిల్ బాల్స్ వేసి వాటిని నిరోధించాలన్నారు. జిల్లాలో లైనింగ్ ఏరియాస్ ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి వివరాలు అందజేయాలన్నారు. జిల్లాలో ఏ ఒక్కరూ సీజనల్ వ్యాధులతో మరణించ కుండా ప్రణాళికా బద్ధంగా పలుశాఖల మండల స్థాయి అధికారు లతో సబ్ యూనిట్ అధికారులు మమేకమై పని చేయాలన్నారు.జిల్లాలో అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియా,డెంగ్యూవ్యాధులనుఅరి కట్టడా నికై వారానికి ఒకసారి మండల స్థాయి అధికారు లతో తరచూసమావేశాలుకావాలన్నారు. జిల్లాలో విస్తృత స్థాయిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వైద్యానికి సిబ్బంది శుక్రవారం పూట కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలన్నారు.ప్రతిశుక్రవారంతాను కూడా జిల్లాలో ఏదో ఒక ప్రాంతాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు కేసులు వచ్చిన ప్రాంతాలలోమండలస్థాయిఅధికారులుపర్యటించా లని, అక్కడమలేరియా,డెంగ్యూవ్యాధులపై విస్తృతంగా అవగాహనకల్పించడానికిసమావేశాలు నిర్వహించాలన్నారు.ఐఈసియాక్టివిటీలనుచేపట్టాలని, అలాగేరాష్ట్రప్రభుత్వంముద్రించిన కరపత్రాలను ఇంటింటికీపంపిణీచేసిడెంగ్యూజ్వరంపై అపో హలు ప్రజలువీడనాడేలాచూడాలన్నారు.ఈసమావేశం లో ఏఎంఓకేసత్యనారాయణ,ఎంపీహెచ్వోలుజి. గిరిధర్‌రెడ్డి,రమేష్,బత్తులకోదండరాంరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి నాంది



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించడం రాష్ట్రాభివృద్ధికి నాంది అని స్థానిక 10వ వార్డు నాయకులు నల్లబోతుల నాగరాజు, 11వ వార్డు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ఆరోసారి నంద్యాల వరదరాజుల రెడ్డి రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా ప్రొద్దుటూరులో 10, 11 వార్డులలోబాణసంచాపేల్చడంతోపాటు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత టిడిపి, బిజేపి, జనసేన ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు వార్డులకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సేవలో వ్యవసాయ వర్సిటీ - 60 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**పులివెందుల అర్బన్ సూర్యవాస్తవం :** వ్యవసాయ యూనివర్సిటీ 60 వ్యవస్థాపక దినోత్సవాన్ని పులి వెందులలోని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్- రెడ్డి శేఖర్ మాట్లాడుతూవర్సిటీ ద్వారా అధిక దిగుడినిచ్చే వంగడాల ద్వారా రెట్కుతులు అధిక ఆదాయాన్ని పొందేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి అని అన్నారు. 1964 లో హైదారాబాద్‌రాజేంద్రనగర్‌లో నెల కొల్పబడిన యూనివర్సిటీ ప్రస్తుతం లాం ఫారం, గుంటూరు కేంద్రంగా సేవలనులి అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్ర మాల్లోభాగంగా కళాశాల లోని విద్యా ర్థినీ విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి, కళాశాల అసోసియేట్ డీన్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్య్రమంలో విద్యార్థి వ్యవహారాల అధికారి డా.విజయ శంకర్ బాబు,



అకడమిక్ అధికారిడా. హరిప్రసాద్, అధ్యాపకులు డా.శ్రీనివాసులు, డా. ప్రత్యూష, డా.రామలక్ష్మిదేవి, పరిపాలన అధికారి లీలావతి, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన షాపులను తనిఖీ

### వ్యవసాయ శాఖ అధికారులు



**వేంపల్లి ప్రతినిధి సూర్య వాస్తవం :** వ్యవసాయ శాఖ వేంపల్లి మండలంలో బుధవారం ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి వెంకట సుబ్బయ్య వేంపల్లి మండల వ్యవసాయ అధికారి కె రాజేంద్ర ప్రసాద్ వారు పై అధికారుల ఆదేశాలు ప్రకారం వేంపల్లి మండలం లోని అన్ని విత్తన షాపులను తనికి చేయడం జరిగింది.. ఎక్కడా కూడా నకిలీ విత్తనాలు అమ్మరాదు అని కోరడమైనది అలాగే లైసెన్సులను,విత్తన నిల్వ రిజిస్టర్లను, స్టాక్ బోర్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది...అలాగే విధిగా విక్రయ రశీదులను రైతు లకు ఇవ్వాలి అని తెలిపారు.లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది దుకాణదారులు తదితరలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుంది

### బాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలుగు తమ్ముల సంబరాలు



**పులివెందుల అర్బన్ సూర్య వాస్తవం :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా పరిపాలన కొనసాగుతుందని పులివెందుల టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా పులివెందులలోని తదేప శ్రేణులు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, జోగిరెడ్డి ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి పూల గళ్ళ సర్కిల్ వద్దకు చేరుకొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం తెలుగు తమ్ముళ్లు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు బీటెక్ రవి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి చంద్రబాబుకు పట్టం కట్టారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యమని రాష్ట్ర ప్రజలు భావించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు ప్రముఖ పాత్ర వహించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా, సంపూర్ణ సహకారం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రాభివృద్ధి పరుగులు తీయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి సిద్ధారెడ్డి , గంగాధర్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ఆకుల ప్రసాదు, జాఫర్, భాష పూల నరసింహులు ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు

**బద్వేలు (సూర్యవాస్తవం):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గోపవరం మండలం లో రాసాయిపేట అగ్రహారం బెడుసు పల్లి లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెం ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి రమణయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారుచంద్రబాబునాయుడుజై అంటూ పవన్ కళ్యాణ్ జై అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి సుధాకర్ రెడ్డి వెంకటేష్ పొన్న పెద్ద సుబ్బయ్య చిన్న సుబ్బయ్య ఎం సుబ్బయ్య రాములు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నూతన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బ్యాంక్ సిబ్బంది, వైసిపి శ్రేణులు

**పులివెందుల ప్రతినిధి సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణ పరిధిలో పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపాన నూతనంగా ఏర్పాటుచేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి రీజినల్ హెడ్ పి అమర్ నాథ రెడ్డి మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి ప్రసాద్ ల చేతుల మీదుగా బ్యాంకు శిల పథకాన్ని ప్రారంభించిఅనంతరంరిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి, బ్యాంకు సిబ్బందిని మరియు పులివెందుల మేనేజర్‌ని అభినందిస్తూ పులివెందులలో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రారంభించడం శుభసూచికమని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో నూతనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకినిప్రారంభించడంశుభసూచకమని, ఖాతా దారులకుజీరోబ్యాలెన్స్‌తోఅకౌంట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, నెట్ బ్యాంకింగ్ సౌకర్యాలు కలవని, అదేవిధంగా కారులోనూ, హొమ్ లోన్, గోల్డ్ లోను, అతి తక్కువ వడ్డీ రేటుకే ఖాతాదారులకులభిస్తాయని ఈ అవకాశాలను పులివెందుల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే పుట్టాను కలసిన మదిరేపల్లె తెదేపా నాయకులు

– ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన కారపు రెడ్డి సంజీవరెడ్డి



ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను కలసిన టీడీపి నాయకులు

**దువ్వూరు సూర్యవాస్తవం :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను దువ్వూరు మండలం మదిరేపల్లె తెదేపా నాయకులు కలిశారు. బుధవారం మండల పరిధిలోని మదిరేపల్లె గ్రామానికి చెందిన మైదుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి, కారపురెడ్డి ఎల్లాలు రెడ్డి ఆధ్వర్యంలో, విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మైదు కూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానిం చడం జరిగిందన్నారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి కారపురెడ్డి ఎల్లారెడ్డి, కారపు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి దస్తగిరి రెడ్డి, ముడుమాల సురేంద్రనాథ్ రెడ్డి, చిట్టి బోయిన లక్ష్మయ్య యాదవ్ చిట్టి బోయిన గుర్రప్ప యాదవ్,కారపురెడ్డి రామాసంజీవరెడ్డి, చిట్టి బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ తదితర కార్యకర్తలు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను కలసి అబినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

విలేఖరులు కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి

కడప జిల్లా
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం, కమలాపురం
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, రాజుపాళెం

మైదుకూరు నియోజకవర్గంలో
మైదుకూరు ఆర్.సి. ఇన్‌చార్జి
ఖాజీపేట, బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు రూరల్, కలసపాడు,
కాసినాయన, పోరుమామిళ్ళ
పులివెందుల నియోజకవర్గంలో
సింహాద్రిపురం, వేంపల్లి రూరల్

అన్నమయ్య జిల్లా
రాయచోటిలో
రాయచోటి రూరల్, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
కలికిరి, గుర్రంకొండ, వాయల్పాడు,
పెద్దమండెం
మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి టౌన్,రామసముద్రం

తంబళ్లపల్లె నియోజకవర్గంలో
తంబళ్లపల్లి ఆర్.సి.ఇన్‌చార్జి
పిటియం, మొలకలచెరువు,
తంబళ్లపల్లె, బి.కొత్తకోట,
పెద్దమండెం, కురుబలకోట
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.com

ఇర్షాద్ బేగ్
సెల్ : 76720 42522
8500425222

## సుబ్బారావు మృతి పై అసత్య ప్రచారాలు సరికాదు

– వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** సుబ్బారావు మృతిపై అసత్య ప్రచారాలు సరికాదని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నాలుగో వార్డు వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన మిత్రుడు సుబ్బారావు మృతి చెందిన బాధలో ఉంటే అతనిపై అసత్య ప్రచారాలతో కూడిన కథనాలను కొన్ని పత్రికలు వాట్సప్ గ్రూపులలో రావడం ఆవేదనకు గురి చేసిందన్నారు. సుబ్బారావు సాధారణ వ్యాపారస్తుడని, అతనికి కోట్లల్లో అప్పులు తెచ్చే శక్తి లేదని తెలిపారు. తమకు తెలిసిన మేరకు అతనికి కేవలం 45 లక్షలు అప్పులు ఉన్నాయని అలాగే ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు గెలుపు ఓటమిల లో పెట్టిన జూదం 68 లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కేవలం ఆత్మాభిమానం గల సుబ్బారావు సమాధానం చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటారని స్పష్టం చేశారు. సుబ్బారావు చనిపోతూ తన సమాచారం ఇవ్వాలని కొన్ని ఫోన్ నెంబర్లు రాస్తే అదే సూసైడ్ నోటుగా ప్రచారం చేయడం తగదు అన్నారు. ఇప్పటి వరకు 12 కోట్లకు సంబంధించి ఒకరైనా అప్పుదారుడు ఇప్పటి దాకా ఎవరూ రాలేదన్నారు. మేము ఓడిపోయామని బాధలో సుబ్బారావు తన సమస్యను మాకు చెప్పలేదనిఎన్నికల సందర్భంలో సుబ్బారావు ప్రచారం జరుగుతున్నట్లు మే 1 నుంచి పోలింగ్ తేదీమధ్యకాలంలోఎవరిదగ్గరైనా డబ్బులు తీసుకుని, బాండు రాయించి ఉంటే, అప్పు తీసుకుని ఉంటే ఆవివరాలు ఆర్య వైశ్య సభ ముందుకు తెస్తే తాముఆఅప్పుకట్టేందుకుసిద్ధంఅన్నారు. ఇప్పటికైనాఆరోపణలతోకూడినదుష్ప్రచారం మానుకోవాలనిఆయనహితవుపలికారు. ఈ సమావేశంలోకౌన్సిలర్లువరుకుటిఓబులరెడ్డిభూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి అనిల్ కుమార్ వైసిపినాయకులునాగరాజు పాల్గొన్నారు.

## బాబు ప్రమాణస్వీకారం – లింగాల మండలంలో నాయకుల సంబరాలు



**లింగాల ప్రతినిధి సూర్యవాస్తవం :** లింగాల మండలంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ సీఎంగా నాలుగవసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా లింగాల మండలంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు, సంబరాలు చేసుకొని స్వీట్లు పంచుకొని ఆనందోత్సవంలోనాయకులు కార్యకర్తలు పొంగిపోయారు. అలాగే పటాకులు పేల్చి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం బీటెక్ రవి నాయకత్వం వర్ధిల్లాలి అనినినాదాలుచేశారు. లింగాల మండల నాయకుడు విశ్వనాథ రెడ్డికి శాలువా కప్పి పూలమాలవేసి కార్యకర్తలు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువిరెడ్డి, అంకెవాని పల్లె మహేష్ రెడ్డి, కర్ణ నవీన్ కుమార్ రెడ్డి,రామేశ్వర్ రెడ్డి,లింగాలమహేష్,శేఖర్‌రెడ్డి,రాఘవరెడ్డి,ఓబుల్ రెడ్డి,రాజారెడ్డి, తిరుపాల్రెడ్డి, ప్రకాష్‌కుమార్‌రెడ్డి, అభిషేక్, ప్రభాకర్ రెడ్డి, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరు జన సైనికుల సంబరాలు




**ప్రొద్దుటూరు, సూర్యవాస్తవం:** జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన సందర్భంగా ప్రొద్దుటూరులో జన సైనికులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక శివాలయం కూడలిలో ప్రొద్దుటూరు జన సైనికులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యక్రమాల కమిటీ మెంబర్ జిలానీ బాషా, జనసేన నాయకులు రామాజి ప్రసాద్, విజయ కుమార్, జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యా మందిరం అభివృద్ధి కొరకు సహాయం

**పామిడి సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ సరస్వతి విద్యా మందిరం విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తున్నందున సముద్రం కమిటీ సభ్యులు రెండవ అంతస్తు భవన నిర్మాణం చేయాలని ఉద్దేశంతో కమిటీసభ్యులు డాక్టర్ ఆనంద్ ని విద్యాలయం కోసం మీరు ఆర్థిక సహాయం అందించాలని వెంటనే స్పందించి నా వంతు సహాయం రెండున్నర లక్షల రూపాయలు సహాయం చేస్తానని తెలియజేశారు వెంటనే విద్యాలయం కమిటీ తరపున కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



## మండిపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన మాచినేని



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారీ శ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు మాచినేని విశ్వేశ్వర నాయుడు మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మొట్టమొదటిసారిగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు . అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు పాటు , మాజీ జెడ్పిటిసి రమణ, రాజంపేట పార్ల మెంట్ టిడిపి ఉపాధ్యక్షులు రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల రెడ్డయ్య, ఈశ్వరయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌కు మంత్రి పదవి దక్కడం ప్రొద్దుటూరుకు గర్వకారణం

– ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ప్రొద్దుటూరు వాసి అయిన సత్యకుమార్ యాదవ్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదికరాష్ట్రగౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు.కొత్తప్రాంతమైనధర్మవరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే స్థానం దక్కించుకొని అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. సత్య కుమార్ యాదవ్ కిందిస్థాయి నుండి ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని దీని వెనుక ఆయన కృషిపట్టుదల మొక్కవోని దీక్ష ఉందన్నారు. ఆయన రాష్ట్రమంత్రికావడంవల్ల ధర్మవరం నియోజకవర్గంతో పాటు ప్రొద్దుటూరు ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధిచెందుతుందన్నారు. ఇప్పటివరకు ఎటువంటిపదవి లేకుండానే ప్రొద్దుటూరు ప్రాంతంలోని ఎన్నో సమస్యలను పరిష్కారం చేశారని, ఇప్పుడు మంత్రి పదవి ఉండడంవల్ల మరింత అభివృద్ధి చేసేందుకు ఆయనకు అవకాశం లభించిందన్నారు. సత్య కుమార్ యాదవ్ తనుకు దక్కిన మంత్రి పదవికి న్యాయం చేస్తారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాల్సిందిగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి పదవికి అర్హుడు....రాముడు

## రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్.షఫీ నాయక్ రాముడికి మంత్రి పదవి వరించడంతో అంబరాన్ని అంటిన తెలుగు తమ్ముళ్ల సంబరాలు బాణసంచా కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచిన టిడిపి శ్రేణులు



**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం :** మంత్రి పదవికి నూటికి నూరు శాతం అర్హుడు రాముడు అని రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో బుధవారం డాక్టర్.షఫీ నాయక్ ఆధ్వర్యంలో రాముడికి మంత్రి పదవి వరించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో సహా బాణాసంచా పేలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జై తెలుగుదేశం,జై చంద్రబాబు నాయుడు,జై రాంప్రసాద్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్. షఫీ నాయక్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నాయకత్వ లక్షణాలను గుర్తించి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటాడని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడనే నమ్మకంతో మంత్రి పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు.మంత్రి పదవి రావడానికి అనుభవమే అవసరం లేదని ప్రజలకు సేవ చేయాలనే తపన ఆకాంక్ష ఉంటే అదే పెద్ద అర్హత అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో రాయచోటి అభివృద్ధి నూటికి నూరు శాతం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు.గడచిన ఐదు సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో రాయచోటి నియోజకవర్గం ఏంకంగా అభివృద్ధి చెందలేదని ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఆయన సహచర మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫకీరయ్య, కావలి అంజి, సంజీవ రాజు, రెడ్డప్ప రెడ్డి, వెంకటేశ్వర్లు, రవి,మస్తాన్, కొలిమి రెడ్డి, ఆదిమూలం రెడ్డి శేఖర్, గణేష్, రామచంద్ర, వేమిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, కిట్టు, కావలి రమణ, ఓబులేసు,శివారెడ్డి టిడిపి కార్య కర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయమం



## దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు - మాజీ కోఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్

**అన్నమయ్య సూర్య వాస్తవం :** రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రిగా రావడం పట్ల రాయచోటి నియోజకవర్గ వాసిగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాజీ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ అన్నారు. బుధవారం పట్టణంలోని బండ్లపెంట దర్గాలో రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి రావడంపై ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్న 30 సంవత్సరాల నుండి పరిచయం ఉందని మంత్రి పదవి రావడం పట్ల చాలా సంతోషమైన విషయమని ఈ ప్రాంత మరింత అభివృద్ధి అయ్యేదానికి చాలా ఉపయోగపడుతుందనన్నారు. గతంలో రాంప్రసాద్ రెడ్డి అక్క శ్రీలత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు కూడా మండిపల్లె కుటుంబం వెంట తన నడవడం జరిగిందన్నారు. మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటి ముస్లింలను నాలుగు సార్లు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ముస్లింలను మోసం చేశారన్నారు. మండపల్లి కుటుంబం గతంలో కూడా ముస్లింలకు అండగా ఉండిందన్నారు. నియోజకవర్గంలో ఇంతవరకు మంత్రి పదవి ఎవరు చూడలేదన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లాను చరిత్రలో నిలిచిపోయే విధంగా రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధిని చేస్తారన్నారు.రాబోయే రోజులలో ముస్లింలు అందరం కలిసి రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడానికి మనం కలిసి మెలిసి పనిచేస్తామన్నారు. అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాలుగు సార్లు గెలిచిన శ్రీకాంత్ రెడ్డిని రాంప్రసాద్ రెడ్డి ఓడించడం సంతోషకరమన్నారు. ఈ గెలుపును చంద్రబాబు నాయుడు గుర్తించి రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు అడగకుండానే రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఆసిఫ్ అలీ ఖాన్, మసూద్ అలీ ఖాన్, గయాజ్ అలీ ఖాన్, ఖాదర్ హుస్సేన్, భాష, వహీద్, గౌస్, దర్గా కమిటీ మెంబర్ ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల బాబు ఆధ్వర్యంలో నార్పలలో భారీ ర్యాలీ ఘనంగా చంద్రబాబు పట్టాభిషేకం వేడుకలు

**నార్పల సూర్యవాస్తవం:**
నారా చంద్రబాబు నా యుడురాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన నార్పల్లో టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ (ఆకుల బాబు) ఆధ్వర్యంలో తెలు గుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక సెవెన్ హిల్స్ కళ్యాణ మండపం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. టిడిపి కార్యకర్తలు అభిమానులు బాణాసంచా పేలుస్తూ ఉత్సాహంగా డీజేల ముందు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆకుల విజయకుమార్ (ఆకులబాబు) మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని టిడిపిని అధికారంలోకి తెచ్చిన రాష్ట్ర ప్రజలకు మరొక్కసారి మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్ననారాచంద్రబాబునాయుడుకి రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయబోతున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి అభినందనలు తెలిపారు.ర్యాలీ అనంతరం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం ర్యాలీకి హాజరైన కార్యకర్తలకు, ఆకుల కుటుంబ అభిమానులకు కళ్యాణ మండపంలో విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు ఆకుల సుబ్బరాయుడుఆలం నాగార్జున నాయుడు, రంగపురంలోకేష్,గంజికుంటప్రభాకర్, నారాయణ స్వామి (బూసి) రాధాకృష్ణ, శ్రీధర్ బాబు,కమ్మగిరి, శ్రీనివాసులు, నాగభూషణం,పవన్, ప్రదీప్, ఇస్మాయిల్, లోకేష్, కుళ్లాయప్ప, రాజు జనసేన నాయకులు రామకృష్ణ పాలగిరి ధనుంజయ్, తుపాకుల భాస్కర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లప్ప తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఆకుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య బాబుతో హిందూపురం సీనియర్ నాయకులు





**హిందూపురం సూర్య వాస్తవం :**
ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్ర నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ కి రాజధాని కట్టిన ముఖ్యమంత్రిల చరిత్రలో నిలిచిపోతారని అంజినప్ప మక్బుల్ భాష కొనియాడారు. సీఎం చరిత్రలో నిలిచిపోతారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నేడు ప్రమాణ స్వీకారం నాలుగవసారి చేస్తున్న నారా చంద్రబాబు నాయుడుకు మరియు బాలయ్య నేను బాబుకి పేదలకు నేనున్నానంటూ ఆపన్న హస్తంగా నియోజకవర్గంలో ఎన్నో సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు, తన సొంత నిధులతో గత ఐదేళ్లు అన్న క్యాంటీన్ నిర్వహించిన తన సొంత నిధులతో హిందూపురం నియోజకవర్గ మొత్తం ఆరోగ్య రథం ఎంతోమంది ప్రజలకు ఆరోగ్యం నింపిన మా బాలయ్య బాబు కి మీకు మీరు నిండు నూరేళ్లు వర్ధిల్లు జీవితకాలం మరెన్నో పదవులు అనుభవించి, ప్రజానీకానికి మేలు చేసే విధంగా ప్రజలు మిమ్మల్ని నిత్యం ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జిల్లా అధ్యక్షులు అంజినప్ప మరియు మైనార్టీ సీనియర్ నాయకులు మక్బుల్ భాష కృతజ్ఞతలు తెలిపారు.

# 4 వార్డ్ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నేడు బుధవారం 12/06/24 ఉదయం శుభ ముహూర్తాన ప్రమాణస్వీకారం చేస్తున్నారు. ఈ శుభ సందర్భం పురస్కరించుకొని హిందూపురం గవర్నమెంట్ డిస్టిక్ హాస్పిటల్ నందునాలుగోవార్డ్‌టిడిపినాయకులుకలీంమహబూబ్ బాషా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీఎస్ అనిల్ పట్టణ ఉపాధ్యక్షుడు డి ఈ రమేష్ జహంగీర్ ఇస్మాయిల్ శ్రీధర్ అబు బాకర్ బద్రి అజ్మత్ ఫాజిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కడప గడపలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**కడప సూర్యవాస్తవం :** కడపలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్ మైదానం వేదికగా జూన్ 30 నుంచి జులై 3వ తేదీ వరకు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -3 క్రికెట్ మ్యాచులు ప్రారంభం కానున్నాయి. ప్రారంభ వేడుకలు జూన్ 30వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు తెలిపారు. ప్రతి రోజు 2 మ్యాచ్‌లు చొప్పున డే అండ్ నైట్ మ్యాచులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ అభిమానులు ఉచితంగా మ్యాచులను వీక్షించవచ్చునని వారు తెలిపారు.

# తేదేమో సీనియర్ నాయకుడు అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో అన్నదానం

**నల్లచెరువు జూన్ 12 సూర్యవాస్తవం** : మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా మొదట స్థానిక బస్టాండ్ కూడలిలో, బసవన్న కట్ట వద్ద కేక్ కట్ చేసి బాణ సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన స్వగృహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు.గడిచిన ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని ఇకపై ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు.నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తారన్నారు. తెలుగు రాష్ట్రాలకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచే సత్తా చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు.ఆయన పరిపాలన సుపరిపాలనగా ఉంటుందని కొనియాడారు.కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం : ఎన్డీఏ కూటమి గెలుపు

పాదయాత్రతో వీరబ్రహ్మేంద్రస్వామి మొక్కుబడి తీర్చుకున్న భూమిరెడ్డి రవి కళ్యాణ్, శ్రీ బాల శివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్

భరతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ పాలన వర్ధిల్లాలి దేశాన్ని సుభిక్షంగా నడిపించడంలో మరో చత్రపతి శివాజీ ప్రధాని నరేంద్ర మోడీ

జాతి పునర్నిర్మాణమే భాగంగా నిరంతర దేశభక్తితో చరిత్రను తిరగరాస్తున్న మన ప్రధాని నరేంద్ర మోడీ - ఎన్డీఏ కూటమి అఖండ విజయంతో మరో భారతను సృష్టించబోతున్న మన ప్రధాని నరేంద్ర మోడీ

ఆకాశమెత్తున ఎగురుతున్న మన జాతీయ జెండా భారతదేశాన్ని మెచ్చుకుంటున్న ప్రపంచ దేశాలు - ప్రపంచ దేశాలు ప్రధాని నరేంద్ర మోడీ కీర్తికి సలాం

ఎన్డీఏ కూటమితో ఘనవిజయం సాధించిన టిడిపి తెలుగుదేశం పార్టీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్



**మైదుకూరు సూర్యన్యూస్ :** ఆనందాల వెలువలో పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొంది బ్రహ్మంగారిమఠం కాలజ్ఞానకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మొక్కుబడి తీర్చుకోవడానికి పాదయాత్రగా బయలుదేరినభూమిరెడ్డి రవి కళ్యాణ్ 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ వీరాభిమానిమైదుకూరు లోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తెలుగు లెక్చరర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ వీర అభిమాని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మైదుకూరులో నంద్యాల రోడ్ లో ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొంది బ్రహ్మంగారి మఠం కాలజ్ఞానకర్త వీరబ్రహ్మేంద్రస్వామి వారి సన్నిధికి పాదయాత్రగా బయలుదేయడం జరిగిందని వీరబ్రహ్మేంద్ర స్వామి ముక్కు తీర్చుకోవడం జరిగిందని భారతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ దేశం గర్వించదగ్గ నాయకుడని దేశభక్తితో ధర్మాన్ని రక్షించడంలో దేశానికి ఏ ఆటంకం వచ్చినా వెనుకాడని మరో చత్రపతి శివాజీలా దేశాన్ని చక్రం తిప్పుతున్నాడని అయోధ్య రామ మందిర నిర్మాణంలో ముఖ్య పాత్రధారి ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఇవాళ మెచ్చుకుంటున్నాయని సనాతన ధర్మ పద్ధతిలో ఆచార వ్యవహారాలను పాటిస్తూ కుటుంబ రాజకీయాలు లేని నవయుగ చక్రవర్తిల యువతరానికి రాజకీయాల్లో మంచి అవకాశాలు కల్పిస్తూ దేశభక్తిని పెంపొందింపజేస్తున్న మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని అలాగే ఎన్డీఏ కూటమి ద్వారా అఖండ విజయం సాధించడం జరిగిందని నూతన రాష్ట్రాన్ని సృష్టించబోతున్న రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ టిడిపి అధ్యక్షుడు సీఎం నారా చంద్రబాబునాయుడు కి, జనసేన పార్టీ అధ్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరమ్మకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి , ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ అన్న, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రజలకు మంచి పాలన అందించబోతున్నారని వారి పాలనలో ప్రాంత అభివృద్ధి ప్రజల కష్టాలు తీరబోతున్నాయని నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడికి పాదయాత్రగా ముక్కు తీర్చుకోవడానికి పాదయాత్రగా ముక్కు తీర్చుకోవడం జరిగింది. అంతేగాకఎన్డీఏకు కొత్త నిర్వచనం చెప్పిన మోదీఎన్డీఏ అంటే న్యూ ఇండియాడెవలప్ ఇండియా యాస్పిరేషనల్ ఇండియా అని నరేంద్ర మోదీకొత్త నిర్వచనం ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో దేశప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం అందరి కర్తవ్యమనిఎన్డీఏ ఎంపీల సమావేశంలో పిలుపునిచ్చారు. దేశప్రజల స్వప్నాల సాకారానికి తమ వద్ద రోడ్ మ్యాప్ఉందన్నారు. ఇండియాగా పేరు మార్చుకున్న తర్వాతకూడా యూపీఏను ప్రజలు అంగీకరించలేదని మోదీవిమర్శించారు.దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని హామీఇస్తున్నా మోదీఎన్డీఏ కూటమి అసలైన భారత ఆత్మగా నిలుస్తూ స్ఫూర్తిని చాటుతుందని నరేంద్ర మోదీ అన్నారు.తనను పార్లమెంటరీ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నసంద ర్భంగా ఆయన మాట్లాడారు. 'ఎన్నికల ముందుపొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూవిజయం సాధించలేదు. ప్రభుత్వం






ఏర్పాటు కావాలంటేసంఖ్యా బలం, దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతంఅవసరం. దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామనిహామీ ఇస్తున్నా' అని మోదీ స్పష్టం చేశారు. నా కోరిక ఏమిటంటే నేను వెళ్ళిపోయేటప్పుడు మీ కోసం మీ పిల్లల కోసం అభివృద్ధి చెందినభారత్,ను వదిలివేయాలనుకుంటున్నానని ఆయన తెలిపారు.భారత దేశానికి సరైనసమయంలో సరైననాయ కత్వం అంది వచ్చిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుఅభిప్రాయపడ్డారు. మోదీని ఉద్దేశిస్తూ ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోదీ దూరదృష్టి కలిగిన నాయకుడని, భారత ఆర్థిక వ్యవస్థను పరుగులుతీయిం చారని ఆయన అన్నారు. మోదీ నాయకత్వంలోభారత్ 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందనిచంద్రబాబుగుర్తు చేశారు. ఆయన నేతృత్వంలో దేశం2047 నాటికి నంబర్ వన్గా నిలు స్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాశం అనిల్, పందిటి పెద్దయ్య ,బాల శివ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు పాదయాత్రకు సంఘీభావం తెలుపడం జరిగింది.

## ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారన్ని తిలకించిన అధికారులు



**శాంతిపురం సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని శాంతిపురం మండల కేంద్రంలో అధికారులు తెలుగుదేశం పార్టీ నేతలు మండల సచివాలయ కేంద్రంలో తిలకించారు. మండల సచివాలయ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి ద్వారా మండల పరిషత్ అభివృద్ధి శాఖ రెవెన్యూ శాఖ ఉద్యోగులు మరియు వెలుగు ఉపాధి హామీ పథకం ఉద్యోగులు ఈ కార్యక్రమాన్ని తిలకించిన వారిలో ఉన్నారు. ప్రభుత్వం అన్ని శాఖల లోను ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని అందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. కాగా ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా రంగవల్లులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మైథిలి తహసిల్దారు మురళీకృష్ణ డిటి కౌలేష్,ఆర్. ఐ మధుసూదన్, మండల పరిషత్ ఏఓ ఏఎస్ హేమామాలిని, ఏపిఎం గ్రీటా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ఞ, మండల పరిషత్ సిబ్బంది, నంజుండేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## సువార్త కూటములను విజయవంతం చేయండి

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వేకోడూరు పట్టణంలోని లూథరన్ చర్చి నందు ఈనెల 13 14 15 తేదీలలో జరగనున్న క్రీస్తు విజ్ఞాన మహాసభలో నిర్వహిస్తున్నట్లు సంఘ సభ్యులు రత్నం తెలిపారు. ఈ సందర్భంగా టోల్గేట్ వద్దనున్న చర్చి నందు ప్రతిరోజు సాయంకాలం 6 నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వాక్య ఉపదేషకులు విజయ్ ప్రసాద్ రెడ్డి ,కాంతికళలు విచ్చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ను విజయ వంతం చేయాలని సంఘ సభ్యులు పేర్కొన్నారు.

## నేడు నోబెల్ స్కూల్ నూతన భవనం ప్రారంభోత్సవం

**శాంతి పురం సూర్య వాస్తవం :** మండల పరిధిలోని తుమ్మిశి వద్ద ఉన్న నోబెల్ స్కూల్ లో నేడు నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభం కానుంది.ఆ పాఠశాలకు రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరగడం తో వారికి సౌకర్యంగా ఉండేందుకు ఆ పాఠశాల యాజమాన్యం ఈ నూతన భవనాన్ని ప్రారంభించారు.కాగా ఈ విద్యా సంవత్సరానికి ఎల్కేజి నుంచి 7 వతరగతి వరకూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ఆ పాఠశాల సిఈఓ ఎన్ సురేష్ కుమార్ మీడియాకు తెలిపారు.




## చిత్రపటానికి పాలాభిషేకం

**గుంతకల్లు ప్రతినిధి సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారిప్రమాణస్వీకారంచేసిననారా చంద్రబాబు నాయుడుచిత్రపటానికిగుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం, నీలురు గ్రామస్తులు చంద్రబాబు చిత్రపటానికి మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గతంలో రావణ రాష్ట్రాన్ని చూపించిన జగన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు తిరస్కరించి కూటమి అభ్యర్థులకు మెజార్టీతో గెలిపించారు ఇప్పటినుండి రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో నెల్లూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

